మోదుగ పూవు

వసంత



"నీ వాదన నేను ఒప్పుకోను మమ్మీ!" అంది దీప.

"ఎందుకు ఒప్పుకోవమ్మా! మారింది సమాజం అంటావు ఏం మారింది?" అంది వసుంధర నవ్వుతూ.

"ఎందుకు మారలేదు మమ్మీ! మనుషుల వేషభాషలు మారాయి, అలంకరణలో మార్పు లొచ్చాయి. ఎక్కువగా ఆడపిల్ల జీవితంలో చాలా మార్పు వచ్చింది. పూర్వకాలంలో అయితే ఆడపిల్ల అడుగు బయట పెడితే ఎన్నో తప్పు అర్థాలు తీసేవారు. కాని ఈ రోజుల్లో ప్రధాని దగ్గరి నుంచి అన్ని పోస్టులలో ఆడవారు కనిపిస్తారు. ఈ విధంగా చూస్తే ఆ రోజుల కంటే ఇప్పుడు ఆడపిల్ల విషయంలో మనదేశం ఒక అడుగు ముందుకు వేసిందనే చెప్పాలి" అంది దీప ఆవేశంగా.

పసిబిడ్డ మాటలను చూసి నవ్వినట్టు నవ్వింది వసుంధర కూతురి మాటలకు.

"అబ్బ! ఎందుకు నవ్వుతావు మమ్మీ! సరి నువ్వు చెప్పు ఏం మారలేదో" అంది దీప గారంగా.

"చూడు చిట్టితల్లీ! నువ్వు మారింది మారింది అంటున్నావు చూడు ఆ మార్పు ఆడవారి అలంకరణలో, చదువులలో, ఉద్యోగాలలో వచ్చిన మాట నిజమే. కాని మనుషుల భావాలలో మార్పు రాలేదమ్మా! రాదు కూడాను. ఉదాహరణకి ఒక ఆడపిల్ల, ఒక అబ్బాయి కాస్త చనువుగా తిరిగారే అనుకో! నువ్వు మారింది అంటున్న ఈ సమాజం ఏమంటుందో చెప్పు? వాళ్ళిద్దరికి ఏదో వుందని అనుకుంటుంది కాని, ఏదో స్నేహితులు స్నేహంగా తిరిగారు అనుకుంటారా? ఇంతేనమ్మా! మార్పు పట్టి పై పై విషయాలకే. భావాలు మాత్రం పాతవే" అంది వసుంధర.

"నిజమే మమ్మీ! నేను అంతదూరం ఆలోచించలేదు" అంది దీప సిగ్గుపడి.

"ఇందులో నువ్వు సిగ్గుపడాలిసింది ఏమీ లేదు దీపూ! మీ తరం వాళ్ల ఆలోచనలే ఇవి, నిజం తెలుసుకోవడానికి ప్రయత్నించరు" అంది వసుంధర.

ఇద్దరూ ఆలోచనలలో పడిపోయారు.

"అక్కా!" అంటూ వచ్చింది రాధ. వాళ్ళిద్దరు ఆలోచనలలో వుండటంతో "మమ్మీ! మళ్ళీ అక్కయ్య నీతో వాదనకి దిగిందా? చాలా సీరియస్‌గా వున్నారు ఇద్దరు" అంది నవ్వుతూ.

"లేదులే,ఎందుకు పిలిచావు" అంది దీప.

"ఏంలేదు, ఈ రోజు ఆదివారం కదా! అరుణ వాళ్లింటికి వెళదాం అని" అంది.

"ఓయస్. అలాగే. మమ్మీ! మేము వెళ్ళి వస్తాం" అంది దీప రాధతో బయటికి నడుస్తూ.

'పిచ్చితల్లి' అనుకుంటూ వంట పనిలో మునిగిపోయింది వసుంధర.

* * *

"దీపా!"

ఉలిక్కిపడింది దీప. అది తన స్నేహితురాలు సుస్మిత గొంతు. నిజంగా గతం ఎంత తీయగా వుంటుంది? అందుకే అది గతం. ఏ విషయాన్ని అయినా ఎంత బాగా చెప్పేది అమ్మ! కాని ఈరోజు అమ్మ ఏది? జారుతున్న కన్నీళ్లను తుడుచుకుని తలుపు తీసింది.

లోపలకు వచ్చిన సుస్మిత ఎర్రబడిన దీప కళ్లను చూసి, "ఓహో! తమరు చేస్తున్న పని ఇదన్నమాట. సెలవులే కదా! ఎందుకు రాలేదు దీప అనుకుంటున్నాను నేను. అయినా దీపూ! గతం ఎన్నిమార్లు తిరగేసినా అది తిరిగిరాదే. అదెప్పుడూ తిరిగిరాదు. ఒంటరిగా నువ్వు ఇలాగే బాధపడుతూ వుంటే నిజంగా నేను ఒక మరిది గారిని వెతుకుతాను" అంది సుస్మిత నవ్వబోతూ.

"చాల్లే, నలభయ్యేళ్ల ముసలమ్మకి పెళ్లట. నవ్విపోతారు ఎవరన్నా వింటే" అంది దీప కోపంగా.

"నవ్వటం ఎందుకు. విదేశాల్లో అయితే ఇదే పెళ్లి వయస్సు తెలుసా!"

"అవునవునూ! అది విదేశాల్లో కాని ఇది పవిత్రమైన భారతదేశం తెలుసా!" అంటూ నవ్వి, "పోనిలే అన్నట్లు అన్నయ్యలు, రాధ, చంద్రం, శోభల దగ్గిర నుంచి వుత్తరాలు వచ్చాయి సెలవులకి రమ్మంటూ..."

"చంద్రం-అంటే అతనే కదూ! మీ బావ, నీవిలా వుండి పోవటానికి కారకుడు" అంది.

"పోనీలేవే! అది అతని తప్పు కాదుగా, పరిస్థితులు అలా వచ్చాయి. అయినా అది నా రాత."

"అవును. నువ్వు ఇంత నెమ్మదిగా వుంటావు కనుకే అందరు నిన్ను మోసం చేస్తారు. స్కూల్లోను అంతే, టీచర్స్ ఏమన్నా అంటే నోరు మెదపవు. నీ అలుసు చూసుకుని అందరు నిన్ను ఇలాగే ఆడిస్తారు."

"నా స్వభావం అదే సుస్మీ! నేనేం చెయ్యను చెప్పు? నాకిది కావాలి అని అడిగే ధైర్యం ఎప్పుడూ లేదు. నా మనస్సు తెలుసుకుని ఎదుటి వాళ్లు చేస్తేనే తప్ప నాకై నేను ఎప్పుడు అడగను అది కావాలి అని. సరే, అవి అన్ని వదిలేయ్! కవితని ఎందుకు తీసుకురాలేదు? బావగారు లేరా?"

త్వరలో
రాగలహరి
స్పందన
కొత్త సీరియల్ కథలు

"ఏమన్నా అంటే నా నోరు మూయించటం నీకు అలవాటేగా! ఒంటరిగా ఎన్నాళ్లు ఇలా వుంటావు? ఈ వయస్సులో ఏమన్నా అయినా ఎవరు చూస్తారు? అమ్మ, నాన్న ఎలాగు లేరు. అన్నయ్య, చెల్లి అంటావా? ఎవరి సంసారాలు వాళ్లవి. నువ్వా ఎవరిమాట వినవు" అంది బాధగా.

"అవి వదిలెయ్యమన్నానా నిన్ను? కవితను ఎందుకు తీసుకురాలేదు చెప్పు."

"మీ బావగారితో పేకాడుతూ కూర్చుంది అది. నువ్వువస్తేకాని అది రాదుట. బాబోయ్ అప్పుడే నాలుగయింది. నా ముఖానకాస్త కాఫీ పోసావంటె వెళతాను."

కాఫీ తాగేసి, "ఇక వెళతాను దీపా! నువ్వు రా ఒకసారి మా యింటికి. కవిత కూడా అడుగుతోంది దీపాంటి ఎందుకు రావటంలేదు మమ్మీ! అని" అంది వెళుతూ.

తలుపువేసి వచ్చి కుర్చీ కిటికి దగ్గరికి జరుపుకుని కూర్చుంది దీప. ఎదురుగా రోడ్డు కిరుపక్కలకు అన్నీ మోదుగపూల చెట్లు. అబ్బ! నిజంగా ఎంత అందంగ వుంటాయో! అగ్నిలా మెరుస్తూ పవిత్రంగా కనిపిస్తాయి. అందుకే వీటిని అగ్నిపూలు అని కూడా అంటారు.

ఈ పూలంటె నాకు, చంద్రం బావకు కూడా చాలా ఇష్టం. నిజంగా ఈ లోకంలో అందరికంటె ఎక్కువగా ఎవరిని ప్రేమిస్తుంది దీప అని అడిగితే నిస్సందేహంగా చంద్రం బావ అని చెపుతుంది. అవి అన్ని తీయని జ్ఞాపకాలు. నిజంగా తను మొండిగా జీవిస్తుంది అంటె ఆ జ్ఞాపకాలతోనే. ఆ రోజుల్లో దీప అంటే అల్లరి, చలాకి పిల్ల అనేవారు అందరు. ఈ రోజు? మళ్లీ ఆమె మనస్సు గతంలోకి జారిపోయింది.

* * *

"దీపా!"

"వస్తున్నాను మమ్మీ!" అంటూ వచ్చింది దీప. వెనకే రాధ వచ్చింది.

"బావ ఉత్తరం రాసాడు తీసుకో" అంది వసుంధర నవ్వుతూ.

"ఎవరు, చంద్రం బావేనా రాసింది? దాని ముఖంచూడవే! పున్నమినాటి చంద్రుడిలా!" అంది రాధ దీపను వెక్కిరిస్తూ.

"నిజం రాధ! నువు చూడు మమ్మీ! దాని ముఖం ఎలా వెలిగిపోతోందో" అన్నాడు అక్కడే కూర్చున్న శ్రీకాంత్.

"నీ ముఖం మాత్రం కాదేమిటి? కల్పన వుత్తరం రాస్తే? చూడు మమ్మీ! వాళ్లు" అంటూ తన గదిలోకి పారిపోయి వుత్తరం విప్పింది.

డియర్ లవ్!

నువ్వు వుత్తరాలు రాయటం ఎందుకు మానుకున్నావు? అలిగావా? పోనీ పాట పాడనా! అలిగితివా సఖీ అని. పాట పాడదామన్నా నువ్వు నా దగ్గరగా లేవు. అందుకే నా టేబుల్ మీదవున్న నీ ఫోటోను అడిగాను, వుత్తరాలు క్రమంగా వ్రాయుమని. నువ్వు సరే నన్నావు.

ఈ సంవత్సరంతో నీ బి. యె. కూడా అయిపోతుంది. ఇన్నాళ్లు బి. యె. అవనీ అంటూ ఆపేసావు. ఇప్పుడు అవి కూడ అయిపోయాయి. ఇంకెన్నాళ్లు ఇక్కడ ఒంటరిగా వుండాలి నేను? అత్తయ్యా వాళ్లతో చెప్పి త్వరగా ముహూర్తం పెట్టించేయ్. ఆ మూడు ముళ్లు వేసేసి నిన్ను

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు

ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.



లేబిల్ చింపేయండి
ఇంట్లోపెట్టిన ఊరగాయ
అనే అనుకుంటారు.

ఔను మరి ఎందుకనుకోరు ? ఇంట్లో పెట్టుకున్న ఊరగాయలకుండే సహజ సువాసన, రుచి జయ ఊరగాయలకే ఉన్నాయి. కారణం ఏమిటో తెలుసా? జయఊరగాయలు మాత్రమే సాంప్రదాయంగా ఇంట్లో పెట్టు కున్నట్టు చేతితోనే తయారు చేయబడ్డాయి. ఇందులో రెండు రకాల కారప్పొడి కలసి వుంది. ఒక పొడి రంగునిస్తే మరో పొడి ఘాటైన రుచి నిస్తుంది. అంతేగాక ఇతర దినుసులు కూడా సరియైన పాళ్ళలో నైపుణ్యము, అనురాగము మేళవించి కలిపేరు.

అందరికీ నచ్చే జయ - అందరూ మెచ్చే ధర 500 గ్రాముల మామిడికాయ పచ్చడి సీసా రు. 9-75* మాత్రమే. 1 కిలో పెద్ద సీసా రు. 14-75*. ఆదాకు అసలు పేరు జయ. ఆవకాయ, నిమ్మకాయ, వెల్లుల్లి, పచ్చిమిరప, కొబ్బరి, కలగలుపు కూరగాయలు, మామిడి క్రొత్త రకాలకు పెట్టింది పేరు జయ!

jaya
PICKLES
జయ ఊరగాయలు



తొలివలపు ఎంత రసవత్తరంగా ఉంటుందో అంత రమ్యంగా ఉంటుంది జయ!

* అమలులోవున్న ప్రకారము స్థానిక, పన్నులు అదనము.

ASSOCIATED/2241

మోదుగపూలు

ఇక్కడికి లాక్కువస్తాను. ఇక్కడ అమావాస్య చీకట్లో బిర్లా మందిర్ ఎంత అందంగా వుంటుందో తెలుసా ? నువ్వు నా పక్కనే వుంటే ఆ ఆనందాన్ని ఇద్దరం పంచుకో వచ్చు. నీ అందమైన ముఖం, గులాబి రేకుల్లాంటి నీ పెదవులు ఎప్పుడు గుర్తుకు వస్తాయి. వూహల్లోనే నీ బుగ్గలను, నీ పెదవులను ముద్దులతో ముంచేస్తాను. అంత కంటె ఏం చేయాలి! నీ పని చూడు ఆ మూడు ముళ్లు వేసి అసలు వడ్డీతో కలిపి వసూలు చేస్తాను. దీపూ! నాకు నీ ఒడిలో పడుకుని నీ కళ్లలోకి చూస్తూ నువ్వు చెప్పే కబుర్లు వినాలని కోరిగ్గా వుంది. నువ్వేమో నన్ను మర్చిపోయి హాయిగా వున్నావు.

శ్రీకాంత్ బావను, శ్రీధర్ బావను, కాంతిని, రాధిని, లక్ష్మి అక్కయ్యను, శాంతి అక్కయ్యను, అడిగినట్లు చెప్పు. అత్తయ్యకి మామయ్యకి నమస్కారాలు. పిల్లలకి నా ఆశీస్సులు. మరి నీకు ? నీ చిన్ని పెదవులకు నా తీయ తీయని ముద్దులు.

ప్రేమతో నీ బావ.

వుత్తరం ముగించేసరికి దీప బుగ్గలు సిగ్గుతో ఎ ర్ర బ డి నా యి. 'పిచ్చి బావ' అనుకుంటూ సున్నితంగా వుత్తరాన్ని ముద్దు పెట్టుకుంది.

ఆ రోజు రాత్రే దీప చంద్రానికి ఉత్తరం రాసింది.

బావా !

నీ వుత్తరం అందింది. వెంటనే జవాబు వ్రాస్తున్నాను. నిజం చెప్పాలంటే నీ వుత్తరం చదివి 'పిచ్చి బావ' అనుకుని నవ్వుకున్నాను. వుత్తరంలో నిన్ను మర్చిపోయానంటూ నా మీద నిందలు వేస్తూ నిష్ఠూరంగా రాసావు! నేను నిన్ను ఎలా మర్చిపోగలుగుతాను? నీ వూహలతోనే వూపిరి పోసుకుంటూ నిన్నే తలచుకుంటూ వుండే నేను నిన్నే మర్చిపోయానని నువు అనుకుంటే నువ్వు నీ లవ్‌ని సరిగ్గా అర్థం చేసుకోలేదంటాను.

బావా! నువ్వంటే నా కెంత ప్రాణమో నీకు తెలును. నీకేమయినా అయిందంటే మొదట నా ప్రాణం పోతుందని కూడా నీకు తెలుసు. ఆ రోజు నీకు గుర్తుందనుకుంటాను. నేను నిమ్మలూరుకి వచ్చినప్పుడు నాకు మోదుగ పూలంటే ఇష్టమని ఎర్రటి

... పూలు తెచ్చి ఇచ్చి తలనొప్పితో పడుకున్నావు నువ్వు. అమ్మ కోప్పడింది నిన్ను ఎండలో పంపినందుకు. నీకు అమృతాంజనం రాస్తూ ఏడ్చాను. నువు కోప్పడ్డావు ఇప్పుడేమయిందని. ఇంకో రోజు నీకు బాగా జ్వరం వచ్చింది. రాత్రి, పగలు అన్నం, నీళ్ళు మానేసి నీ దగ్గరే కూర్చున్నా దాన్ని. మధు బావ, కల్పన, శిరీష్ వెక్కిరించేవారు. నువు పత్యం తిన్న మరునాడే నేను విజయవాడ వచ్చేసాను సెలవులు లేవని. అసలు జ్వరం వచ్చింది నీకా, చంద్రంకా అంటూ అన్నయ్యలూ, వదినలూ రాధి వెక్కిరించారు. వచ్చానే కాని నా మనసు అంతా నీచుట్టే తిరిగేది. యాంత్రికంగా కాలేజీకి వెళుతున్నాను కాని నా మనస్సు నీ కోసం కలవరించేది. ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే నువ్వు లేకపోతే దీప కూడా లేదు బావా! అంతే.

హైదరాబాద్ విశేషాలు ఏమిటి బావా! ని ఆరోగ్యం జాగ్రత్త! వేళకి భోజనం చేసెయ్. ఆఫీస్ గొడవల్లో పడి ఆకలిని కూడా మర్చిపోతావు నువ్వు. టైమ్ ఎంతో తెలుసా ఇప్పుడు రాత్రి పదిన్నర కావస్తోంది. బయట ఎక్కడో రికార్డ్ వేస్తున్నారు. మన ఇద్దరికి చాల ఇష్టమైన పాట, ''హమ్ ప్యార్ మె జిల్‌నే వాలోంకో'' వస్తోంది. అది వింటూ రాస్తున్నాను. ఏయ్! వూహల్లోనే నన్ను ముద్దులతో ముంచేస్తున్నాను అంటూ రాసావు. నీ పెదవులు మోటు బాబూ! నా బుగ్గలు, పెదవులు నలిగిపోతాయి. ఇంకేం వ్రాయను. ఇక్కడ అందరూ నిన్ను అడిగినట్లు చెప్పమన్నారు. మరి వుంటాను. నీకేం ఇవ్వాలి? నా దగ్గరున్నదంతా నీదే.

నీ లవ్.

ఉత్తరం పూర్తిచేసి బద్ధకంగా పక్కపై వాలింది దీప, రేపుపోస్ట్ చేయాలి అనుకుంటూ.

*   *   *

రోజులు గడుస్తున్నాయి. కాలం ఎవరి కోసం ఆగక జీవితాలలో మార్పులు తెస్తూ పరుగులు తీస్తూనే వుంది. మనిషి ఎన్ని ఎదురుదెబ్బలు తిన్నా రేపులో కొండంత ఆశతో జీవిస్తాడు. మానవ సహజం అది. కాని దీపకి రేపులో ఏమి మిగలక, కట్టుకున్న బంగారు కలలన్నీ కూలతోసింది ఆ రోజు చంద్రం దగ్గిర నుంచి వచ్చిన వుత్తరం. అందులో—

దీపకి !

ఆశీస్సులు. నా వుత్తరం మొదటి నుంచి చివరివరకు చదివి నన్ను అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు.

మా ఆఫీసులో శోభ అనే టైపిస్ట్ వుంది. తనకి వెనక, ముందు ఎవరు లేరు ఈ రోజో, రేపో అన్నట్లుండె తండ్రి తప్ప. ఆ అమ్మాయి మన ఆంధ్ర అమ్మాయే. వాళ్లది బందరు. చాలా భయపడుతుంది. అసలెవరితో మాట్లాడేది కాదు ఆ అమ్మాయి. మనప్రైడు అమ్మాయే కదా అని అప్పుడప్పుడు పలకరించే





మోదుగపూలు

వాడిని. రోజులు గడుస్తుంటే శోభకి నా దగ్గర జంకుపోయి చనువేర్పడింది.

ఆ రోజు వుదయం శోభ ఆఫీస్‌కి రాలేదు. మా గుమాస్తా నడిగాను ఎందుకు రాలేదని. అతను చెప్పాడు వాళ్ల నాన్నగారు పోయారని. నాకు చాలా బాధ అనిపించి వాళ్లింటికి వెళ్లాను. (అంతకు ముందు కూడ ఒకటి రెండు మార్లు వెళ్లాను వాళ్లింటికి) శవం పైన పడి వెక్కి వెక్కి ఏడుస్తోంది శోభ. చుట్టుపక్కల వాళ్లు మాట్లాడుకుంటు న్నారు, శవదహనం ఎవరు చెయ్యాలని. నాకు పరిస్థితి అంతా అర్థం అయింది. శవ దహనానికి నేను తయారయ్యాను. శాస్త్రోక్తంగా అతని కర్మకాండలన్నీ ముగించేసాను. శోభ వంటరిగా మిగిలిపోయింది. చుట్టుపక్కల మగవాళ్ల వెకిలి చేష్టలు, అసహ్యకరమైన మాటలు వింటూ కుమిలిపోయేది. చివరికి ఆఫీసులో కూడా చాలా అసహ్యంగా ప్రవర్తించే వారు ఆమెతో. ఇంటికి వెళ్లాలంటే భయపడేది. చివరికి ధైర్యం చేసి ఆమెను నా దగ్గరకి తెచ్చేసుకున్నాను. కాని యవ్వనంలో వున్న ఒక స్త్రీ, పురుషులు ఒంటరిగా వుండి పవిత్రంగా వున్నారంటే ఎవరూ నమ్మరు. నేను ఎంతో ఆలోచించి శోభను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. అలా ఆలోచించే ముందు నువ్వు పదే పదే నాకళ్లలో తిరిగేదానివి. మనస్సు గట్టి చేసేసుకుని శోభను చేసుకుని హైదరాబాద్‌లో రిజైన్ చేసి నిమ్మలూరుకు వచ్చాను. అందరు హతాశులైపోయారు. "దాన్ని అప్పుడే మర్చిపొయ్యావా చందూ!" అని కుమిలిపోయేఅమ్మకు నామౌనమే సమాధానం. కల్పన నాతో మాట్లాడటం మానేసింది. శోభ ముఖం అయితే చూడనే చూడదు.

దీపూ ! నన్ను క్షమించు. నిన్ను క్షమించమని అడిగే అర్హత కూడా లేదు నాకు. కాని నీ మనస్సు చాలా నిర్మలమైంది దీపూ ! నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించు. నిన్ను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించే అమ్మ నాన్నలు, అన్నయ్యలు, వదినలు, చెల్లి అందరు వున్నారు. నీ స్వభావాన్ని చూసి నిన్ను చేసుకోవటానికి మంచి మంచి వాళ్లు వస్తారు. కాని... కాని శోభకి ఎవరు లేరు దీపూ ! వంటరి ఆడది ఈ సమాజంలో బ్రతుకలేదు. అందుకే నేను తనకి అండగా నిలిచాను. దీపూ ! అమ్మ అన్నట్లు నువు దీపానివి. ఆ దీపం ఎవరింట వెలుగుతుందో వాళ్లే చాలా అదృష్టవంతులు. మళ్లీ మళ్లీ అడుగుతున్నాను దీపూ ! నన్ను క్షమించమని. నా దీప మనస్సు నాకు బాగా తెలుసు. నన్ను అర్థం చేసుకుంటుంది. అమ్మ సత్యనారాయణ వ్రతం చేయిస్తోంది. మీకు ఉత్తరం రాస్తుంది రమ్మని. చిన్నదానివైనా నిన్ను చేతులు జోడించి అడుగుతున్నాను ఒక్కసారి రావూ? నాకు నిన్ను చూడాలని చాలా కోరికగా వుంది. నువు నా దానివి కానంత మాత్రంతో పరాయి దానివి కాదు. నాచిన్నారి మరదలివి, చిన్ననాటి స్నేహితురాలివి. నాపై కోపం తెచ్చుకోక నన్ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తావని ఆశిస్తున్నాను. నీరాక కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తాను. నీ కేమివ్వను దీపూ ! నీ కివ్వడానికి నా దగ్గరేమీ మిగల్లేదు.

నీ వాడు కాని

బావ.

దీపకి లోకం అంతా అంధకారంగా కనిపించసాగింది. ఎందుకిలా అయింది ? ఏమిటి నాలో లోపం? నేనేం తప్పు చేసాను? పంచ ప్రాణాలు నీమీద పెట్టుకున్న నామీద ఎందుకు కోపం వచ్చింది ? పుత్తరాలు సరిగ్గా రాయలేదనా ? దానికి సంజాయిషికూడ ఇచ్చుకున్నాను. నేను తప్పు చేస్తే నన్ను గట్టిగా కసిరి అడిగే వాడివి. అలాంటి నువ్వు ఏ తప్పు చేయని నాకు ఇంత పెద్ద శిక్ష ఎందుకు వేసావు ? కుమిలి కుమిలి ఏడుస్తోంది దీప.

"దీపూ!" అంటూ లోపలికి వచ్చింది వసుంధర.

"మమ్మీ!" అంటూ ఆమెను చుట్టుకుపోయి బావురు మంది.

"దీపూ! ఈ క్షణంలోనే నువ్వు ధైర్యం తెచ్చుకోవాలి. చూడు నీ రాతలో బావ రాసి లేదు. అంతే! అన్నయ్యలు, వదినలు, చెల్లి, నాన్నగారు చాలా బాధపడుతున్నారు జరిగిన సంగతి విని. జరిగిపోయిన దానిని తలచుకుని బాధ పడేకన్నా జరిగేదానిని గురించి ఆలోచించాలి."

"కానిమమ్మీ! ఇది జీవితం. కథ కాదు త్వరగా మర్చిపోవటానికి. ఇప్పుడు నే నెలా బ్రతకాలి బావ లేకుండా" అంది జాలిగా ఏడుస్తూ.

బి. యె. చదివిన తన కూతురు మరీ అంత బేలగా ఏడుస్తుంటే, జారుతున్న కన్నీళ్లను బలవంతంగా ఆపుకుని ఆమెను గుండెల్లోకి తీసుకుంది వసుంధర.

* * *

ఆ వారంలోనే వసుంధర, భవానిప్రసాద్, దీప, రాధ, శాంతి, లక్ష్మి, శ్రీకాంత్ నిమ్మలూరుకి వెళ్లినారు.

ఇంట్లోకి అడుగు పెట్టిన అన్నగారి

డా॥ పి.వి.కె. రావ్ B.A.,
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్‌స్పెషలిస్ట్.

వివాహము వాయిదా వేయ నవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స.
పోస్టు ద్వారా చికిత్స కలదు
రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి,
ఫోన్ : 700 — 1010

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్‌ప్రింటింగు
పై రెండు వనులను మీ ఇంటివద్ద నేర్చుకొని మీరు మీ సొంత పరిశ్రమను ఆరంభించండి. మాయొక్క సులభ పద్ధతులు మీరు స్వల్ప పెట్టుబడితో మంచి లాభము పొందుటకు సహాయపడగలవు. ఇంగ్లీషు, హిందీ మరియు తమిళములలో నేర్పబడును. ప్రాస్పెక్టసు కొరకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయుండి.
KALAIMATHI NILAYAM (A.S.)
Nanjai Thalaiyur-639204
TAMILNADU.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17.

తెలుగు పుస్తకములు
దైవ ఆరాధనలు .... రు.15
వివిధ సాధన రహస్యాలు .... రు.10
మంచిమంచి హాస్యకథలు .... రు. 9
దాంపత్య రహస్యాలు .... రు.10
కామ సూత్రాలు .... రు.10
ప్రకృతివైద్యము (అన్నిరోగములకు). రు.16
గర్భనిరోధ మార్గాలు (బొమ్మలతో).. రు.10
స్వప్న విషయాలు (గూఢ అర్థాలతో) రు. 9
సంపాదన మార్గాలు (చిన్న పరిశ్రమలు) రు.10
500 రోగములు నివారణకు మందులు ... రు.30
4 పుస్తకములకు పోస్టేజి ఉచితం
అడ్వాన్సు రు. 2.00 పంపినవారికి VPP పంపబడును.
డిపో బుక్ సెంటర్
గాంధీనగరం, తాడేపల్లిగూడెం-1 A.P

మోదుగపూలు

కుటుంబాన్ని చూసి చాలా సంతోషపడిపోయింది రాజేశ్వరమ్మ.

ఏమీజరగనట్లు తనతో ఎప్పటిలాగా ఆప్యాయతతో మాట్లాడుతున్న అత్తయ్య, మామయ్యను చూసి ఆశ్చర్యపడి వారి సహృదయతకు మౌనంగా మనస్సులోనే నమస్కరించాడు చంద్రం.

మరునాడే వ్రతం. దీప తన పుట్టిన రోజున చంద్రం ఇచ్చిన పచ్చల దుద్దులు, వుంగరం పెళ్ళి కట్నంగా శోభకు ఇచ్చేసింది. పూజ దగ్గర కూర్చున్న శోభకు ఆడవాళ్ళ గుసగుసలు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

"అసలు చంద్రం మేనమరదలిని చేసుకుంటాడనుకున్నాం కాని ఇదేమిటి? అయినా ఈ పిల్ల ఏం బాగుంది? దీప అయితే చిదిమి దీపం పెట్టుకోవచ్చు" అంది కరణంగారి సతీమణి.

"అది అంతే వదినా! హైదరాబాద్‌లో వుద్యోగం వెలగపెట్టాడుగా? ఏదో జరిగి వుంటుంది. అందుకే గుట్టుచప్పుడుకాకుండా చేసుకుని వెంటపెట్టుకొచ్చాడు" అంది మునసబుగారి శ్రీమతి.

"కలికాలం వదినా! ఆడపిల్ల బరితెగించితే మగాడు ఏం చేయగలడు? బావా మరదళ్ళు చిలకా గోరింకల్లా వుండేవారు దీపంటే చంద్రంకి ఎంత ప్రాణమో మనకి తెలీదూ? ఇది అతగాడికి ఏదో పెట్టి వుంటుంది. అందుకే ఇలా జరిగింది. పాపం! దీప ముఖం చూస్తే గుండె తరుక్కుపోతూంది. అయినా మనకెందుకీ గొడవ" అంది కరణంగారి భార్యారత్నం.

అన్నీ విన్న శోభ ముఖం పాలిపోయింది. ఏమిటి! వారు దీపను ప్రేమించారా? పెళ్లి చేసుకోవాలనుకున్నారా? నాతో ఒక్క మాట అయినా అనలేదే? దీప! నిజంగా దీప ఎంత అందంగా ఉంటుంది? ఆ పిల్ల అందం ముందు తనెంత? ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించిన దీపను నా కోసం ఆయన త్యాగం చేసారా? దీప కూడా ఎంత మంచిది! అన్నీ మరచిపోయి తనతో ఎంత బాగా మాట్లాడుతూంది. వీళ్లు అసలు మనుషులు కారు. మనుషుల్లో వెలసిన దేవతలు. ఈ పరిస్థితుల్లో ఆయన నన్ను వదిలేస్తే నాగతి? అమ్మో! వూహకే భయం వేసే పరిస్థితులు. ఏది ఏమైనా ఆయనకు అనుగుణంగా నడుచుకోవడం తన ధర్మం, విధి కూడాను అనుకుంది శోభ.

* * *

మరునాడు సాయంకాలం ఆ వూరి పక్కనే వున్న నదిఒడ్డున వున్న శివాలయంకు వెళ్లింది దీప. ఆ శివాలయం దీపకి, చంద్రంకి ఇష్టమైన స్థలం. బయట అరుగుపై కూర్చుని గలగల పారే నదిని పచ్చని ప్రకృతిని చూడటం అంటే ఆ ఇద్దరికి కూడా చాలా ఇష్టం. వీళ్ళిద్దరికి ప్రసాదం పెడూ శీఘ్రమేవ కల్యాణ ప్రాప్తిరస్తు అని దీవించేవాడు ఆ గుడి పూజారి. చిలిపిగా, అల్లరిగా లోకంలో వున్న ఆనందం అంతా తమదే అన్నట్లు తిరిగే ఆ జంటను చూసి ముచ్చట పడేవారు ఆ పూజారి తాతయ్య.

ఒంటరిగా ప్రసాదం కోసం చేతులు చాపిన దీపను చూచి, జారబోతున్న కన్నీళ్లను అదిమేసి ఆమె చేతులలో ప్రసాదం పెట్టి అలవాటుగా "శీఘ్రమేవ కల్యాణ ప్రాప్తిరస్తు" అన్నారు పూజారి తాతయ్య.

"వద్దు తాతయ్యా! నన్ను అలా దీవించకు, నే నెవరిని చేసుకోను. అసలు నాకు పెళ్ళే వద్దు తాతయ్యా!" అంటూ బావురుమంది దీప.

"అలా అనకూడదమ్మా! నువ్వింకా చిన్న పిల్లవి. ముందు అనుభవించ వలసిన జీవితం ఎంతో మిగిలి వుంది."

నా మనసు రైలైతే బాగుండు

నా
మనసు రైలైతే బాగుండు
దిగే ప్రయాణీకుల్ని
ఎప్పటికప్పుడు మర్చిపోతూ
ఎక్కేవాళ్లతో
నిశ్చింతగా సాగిపోతుంది రైలు.
నా
మనసట్లా కాదు —
గతంలోని బాధల బొమ్మల్ని
పదే పదే కళ్లముందుంచుతుంది.
అందుకే—
నా
మనసు రైలైతే బాగుండు.

— వెంపలి వెంకట శివప్రసాద్

''లేదు తాతయ్యా! నాకేమి మిగల్లేదు. అంతా అయిపోయింది. ఏం చూసుకుని బ్రతకనూ?''

''చూడు తల్లీ! పాలల్లో చిన్న గరిక పడిందని పాలన్నీ పారేసుకుంటామా? ఆ గరికను తీసి పారేసి శుభ్రం చేసుకుని వాడుకోవటంలేదూ? అలాగే! మనం ఎన్నో అనుకుంటామమ్మా! అన్నీ మనం అనుకున్నట్లు జరిగితే భగవంతుడు ఎందుకు? అనుకున్నవి కానివ్వక, అనుకోనివి చేస్తూ నేను వున్నాను అంటూ గుర్తు చేస్తాడమ్మా! భగవంతుడు. అన్నీ మనం అనుకున్నట్టు జరగకపోవచ్చు, అంత మాత్రం చేత జీవితంపై విరక్తి చెందకూడదు. చిరునవ్వుతో వాటిని స్వీకరించి ముందంజ వేయాలి. ఇంతకంటె నీకేం చెప్ప గలడీ ముసలి తాతయ్య? చదువుకున్న దానివి, ప్రాజ్ఞురాలివి నన్ను అర్థం చేసుకుంటా వనుకుంటానమ్మా!''

కొద్ది క్షణాలు మౌనంగా గడిచిపోయాయి. సంధ్యాదేవి తన నల్లని ముసుగు ధరించి ముస్తాబు అవుతూంది. ఒక నిశ్చయానికి వచ్చిన దానిలా కళ్లు తుడిచేసుకుని, ''అవును తాతయ్యా! తాళి కట్టనంతలో బావ నాకు పరాయివాడు కాదుగా! నేను బ్రతుకుతాను తాతయ్యా! నన్ను అల్లారు ముద్దుగా పెంచిన అమ్మ నాన్నల కోసం, నా కాలికి చిన్న దెబ్బ తగిలినా సహించలేని అన్నయ్యలు, వదినల కోసం, నా చిన్నారి చెల్లి కోసం, తప్పక బ్రతుకుతాను. కాని నాకు పెళ్లి చేసుకోవాలని లేదు'' అంది దీప.

''అదేమిటమ్మా! కోరికలు చంపుకుని విరాగినిలా ఎన్నాళ్లు బ్రతుకుతావు? అల్లారు ముద్దుగా పెంచిన అమ్మ నాన్నలు నీ జీవితాంతం తోడుంటారా? ఎంతో అపురూపంగా చూసిన అన్నయ్యలైనా ఎన్నాళ్లు చూస్తారంటావు! ఎవరి జీవితం వారిది. అయినా అలా అనుకోవటం తప్పుకూడా. నీ జీవితాన్ని ఎవరో వచ్చి చక్కదిద్దుతారనుకోవటం పొరపాటు. నీ జీవితం నువ్వు చక్కదిద్దుకోవాలి'' అన్నారు నవ్వబోతూ.

''లేదు తాతయ్యా! నేను ఎవరిపై ఆధారపడను. నా బ్రతుకు నాదే. ఇక పెళ్లి అంటారా! జీవితంలో ఎప్పుడైనా పెళ్లి కావాలి అనిపిస్తే తప్పక చేసుకుంటాను. నా పెళ్లికి మొట్టమొదటి అతిథివి కూడా నువ్వే తాతయ్యా! మరిక వెళ్లి వస్తాను తాతయ్యా!



చీకటి పడింది. అమ్మ వాళ్లు గాభరా పడతారు'' అంటూ వెళ్లిపోయింది దీప.

''పిచ్చితల్లీ! నీ మనస్సు వెన్నలాటిదమ్మా! నీకు శుభం కలగాలని ఆ సర్వేశ్వరుడిని మనసారా ప్రార్థిస్తాను'' అనుకుంటూ లోపలికి వెళ్లిపోయారు పూజారి తాత.

అంతక్రితమే అక్కడికి దీపను వెతుక్కుంటూ వచ్చిన చంద్రం, అప్రయత్నంగా వాళ్ల సంభాషణ విని జారుతున్న కన్నీటిని తుడుచుకుని నిశ్శబ్దంగా వెళ్లిపోయిన సంగతి వీరిద్దరికీ తెలియదు.

* * *

ఆ వారం రోజులు నిముషాల్లా గడిచిపోయాయి అందరికి. అల్లరిగా, అందరిని నవ్విస్తూ మామూలుగాతిరుగుతున్నకూతురిని చూసి వసుంధర, భవాని ప్రసాద్‌ల మనస్సులు తేలికయ్యాయి. కాని వంటరిగా రాత్రిళ్లు మల్లెపందిరి దగ్గర కూర్చుని కుమిలిపోయేది దీప. ఆ సంగతి ఒక్క చంద్రంకు తప్ప ఎవరికి తెలియదు. తెలిసి తను చేయగలిగింది ఏమీలేదు.

వారం తరువాత తిరుగు ప్రయాణమయ్యారు అందరూ.

* * *

కాలగర్భంలో ఇరవయి ఏళ్లు గడిచిపోయాయి. ఈ మధ్య కాలంలో ఎన్నో మార్పులు. శ్రీకాంత్, రాధికల పెళ్లిళ్లు, దీప బి. యే. బి. యిడి అవడం, వసుంధరా, భవాని ప్రసాద్‌లు, రాజేశ్వరమ్మ దంపతులు కాలగర్భంలో కలిసిపోవటం, స్వల్పకాలంలోనే జరిగిపోయాయి. ఎవరెన్ని విధాలుగా చెప్పినా వినక విరాగినిలా, ఒంటరిగా మిగిలిపోయిన దీపను చూసి, దిగులుతో అసంతృప్తిగా కన్ను మూసారు రెండు రోజుల తేడాతో వసుంధర, భవాని ప్రసాద్‌లు. దీపను ఒకింటి దానిగా చూడకుండానే కన్ను మూసారు పూజారి తాతయ్య.

దీపకి నిజామాబాద్ కాన్వెంట్ స్కూల్లో వుద్యోగం దొరికి అక్కడికి వెళ్లిపోయింది. మొదటిసారిగా స్కూల్లో అడుగు పెట్టిన దీపకి అక్కడి వాతావరణం భయం కలిగించింది. కాని అదేస్కూల్లో తెలుగు టీచర్ సుస్మిత ఆమె భయాన్ని పోగొట్టి, దగ్గిరయింది. పసిపిల్లల మధ్య గతాన్ని చాలావరకు మరిచిపోయినా చంద్రం, శోభల వుత్తరాలు గుర్తు చేస్తాయి.

గోడ గడియారం వరసగా ఏడు గంటలు కొట్టింది. సుదీర్ఘమైన గతంలోంచి బయట పడింది దీప. కిటికీలోంచి వెన్నెల లోపల పడుతూంది. అగ్నిపూలు (మోదుగ పూలు) వింతగా కనిపిస్తున్నాయి. అందంగా కనిపించే ఆ పూలు తనకెంతో ఇష్టం. ఎంత అందంగా కనిపించినా, అగ్నిలా మెరుస్తున్న ఆ పూలు పూజకి కాని, తల్లో పెట్టుకోవటానికిగాని పనికిరావు. తన జీవితం అంతే! అందరికి అందంగా కనిపించినా ఒంటరిగా, ఎందుకు పనికి రాకుండా మిగిలిపోయింది. ఆ పువ్వు వున్నన్నాళ్లు అందంగా మెరుస్తూ వుంటుంది చెట్టుపై. తరవాత వాడిపోయి రాలిపోతుంది. తనూ అంతే! ఆ పూలకి, తన జీవితానికి ఎన్నో పోలికలు కనిపిస్తాయి. నేనూ ఒక మోదుగ పువ్వునే! పేలవంగా నవ్వుకుంటూ లేచింది దీప లైటు వెయ్యటానికి.